File Copy
Dept. of Information and
Public Relations, Hyd A.P.

VISALAANDHRA, VIJAYAWADA-4. Phone 376

* * * Regd No. H-203

విశాలాంధ్ర

701831

నంపుటి 14 సంచిక 229] విజయవాడ • 6-11-1964 శుక్రవారం [6 పేజీలు 8 పై.

ఆహ్వానం!
దుబారకాని సరిహారములకు
ఆధునిక సౌకర్యములతో
నూతన మేనేజ్‌మెంటుతో
న్యూ సిటీ సెంట్రల్ కేఫ్
నేటినుండి ప్రారంభం
నాదెళ్ళ బిల్డింగ్స్,
ఏ ఆర్ రోడ్
విజయవాడ-2

కేరళలో తీవ్రతరమౌతున్న ఆహార దుస్థితి

తిరువనంతపురం జిల్లాలోని పెక్కు తాలూకా కార్యాలయాల ఎదుట ప్రజల బైఠాయింపు ప్రదర్శనలు

తిరువనంతపురం నవంబరు 4

కేరళలోని గ్రామీణ ప్రాంతాలలో, తాలూకా కేంద్రాలలో ఆహార సంక్షోభం తీవ్రరూపం ధరించింది తిరువనంతపురం జిల్లాలోని పెక్కు తాలూకా ఆఫీసుల ఎదుట ప్రజలు బైఠాయింపు ప్రదర్శనలు చేశారు నవంబరు 1 నుండి కేరళలోని ముఖ్యనగరాలలో అనధికార రేషనింగ్ ప్రారంభమైంది ఈ పథకాన్ని నవంబరు 15 కల్లా రాష్ట్రమంతటా విస్తరింపచేస్తామని ప్రభుత్వం ప్రకటించింది తీవ్రమౌతున్న ఆహార దుస్థితి దృష్ట్యా వెన్వెంటనే రాష్ట్రమంతటా అనధికార రేషనింగ్ ప్రవేశపెట్టాలని కేరళ సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖరన్ నేడొక ప్రకటన చేశారు

తిరువనంతపురం జిల్లాకు చెందిన ఆట్టింగల్ నెడుమంగాడ్ తాలూకాలలో తాలూకా కార్యాలయం ముందు పికెటింగ్ జరిగినట్లు వార్తలు అందాయి

ఆట్టింగల్ తాలూకా ఆఫీసుముందు 25 మంది తోకూడిన ఒక జట్టు బైఠాయింపు జరిపింది వీరిలో వందలాది అధ్యక్షులుకూడా ఉన్నారు.

నిస్సుపార్టీ కేంద్రకమిటీ సభ్యుడు, కమ్యూనిస్టు నేత పాయంత్రం నెడుమంగాడ్ ఆట్టింగల్ ప్రాంతాలకు 800 టన్నుల బియ్యాన్ని పంపడం జరిగిందని తిరువనంతపురం జిల్లా కలెక్టరు వేడిక్కుడ వెల్లడించాడు. ఈ ప్రాంతాలకు మరికొన్ని అదనపు సప్లయిలు పంపడానికికూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

'దేశరక్షణ చట్టాన్ని వెంటనే రద్దుచేయాలి'

కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి తీర్మానం

బెంగాల్ పోటీపార్టీ నాయకులందరినీ వెంటనే విడుదలచేయాలని డిమాండ్

తిరువనంతపురం, నవంబరు 4

దేశరక్షణ చట్టాన్ని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి నేడు తీర్మానించింది పశ్చిమ బెంగాల్ పోటీపార్టీ నాయకులను అరెస్టు చేసినందుకు ఈ తీర్మానంలో తీవ్ర విరవన తెలిపారు

దేశరక్షణ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేనిగా దుర్వినియోగపరుస్తున్నవని, ఆహార ఆధిక ధరల సమస్యలపైన కార్మిక సమ్మెలకోసమూ కాంతియుతంగాజరుగుతున్న పోరాటాలను అణచేందుకు దేశరక్షణ చట్టాన్ని వినియోగిస్తున్నారని ఈ తీర్మానంలో అందించారు

ప్రతిపక్షాలకు చెందిన నాయకులను ఈ చట్టం క్రింద నిర్బంధించి, విచారణ లేకుండా జైలులో పెట్టడం దారుణమని ఈ తీర్మానంలో తీవ్రంగా విమర్శించారు.

తూర్పు పాకిస్తాన్‌లో కార్మికులపై హత్యాకాండ

తూర్పు పాకిస్తాన్‌లో పనిచేస్తున్న జూట్ కార్మికులు నాలుగు వందలమంది నిహత్య చేశారన్న వార్త దిగ్భ్రాంతి కలిగించిందనీ, ఇటువంటి దారుణ హత్యాకాండ కార్మిక కోద్యమ చరిత్రలో ఎన్నడూ ఎక్కడా జరిగి వుండలేదనీ అయూబ్ ప్రభుత్వ రాజకీయ స్వభావం దీనివిబట్టి ప్రస్ఫుటమవుతున్నదనీ నిశితంగా విమర్శిస్తూ మరొక తీర్మానాన్ని పార్టీ జాతీయ సమితి ఆమోదించింది.

వీరోచిత పోరాటం సాగిస్తున్న తూర్పు పాకిస్తాన్ కార్మిక వర్గాన్ని జాతీయసమితి అభినందించింది.

ఈ హత్యాకాండపై న్యాయవిచారణ జరిపించి దోషులను శిక్షించాలని హత్యాకాండలో చనిపోయినవారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని తూర్పుపాకిస్తాన్ కార్మికవర్గం కోరుతున్న కోర్కెను ఈ తీర్మానంలో బలపర్చారు.

యస్. యస్. పి. కార్యకర్తల అరెస్టు

మద్రాసులో

మద్రాసు, నవంబరు 5

మద్రాసు నగరంలో నేడు 26 గురు సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

వేలం ఉక్కు కర్మాగారం నిర్మాణం విషయంలో భారత ప్రభుత్వ వ్యతిరేక వైఖరికి నిరసనగా నేడు ప్రధాన మంత్రి మద్రాసు వచ్చిన సందర్భంలో నల్లజండాలు ప్రదర్శన జరిపాలని పీపు నిర్ణయించుకున్న దృష్ట్యానే ముందు జాగ్రత్తల కోసం యీ అరెస్టులు చేసినట్టు పోలీసు అధికారులు ప్రకటించారు

వీరు సింహళ భారతీయుల సమస్యపై కుదిరిన ఒప్పందాన్ని వ్యతిరేకిస్తున్నట్టుతెలుస్తున్నది

దక్షిణ రొడీషియా

స్మిత్ ప్రభుత్వంతో తెగ తెంపులు

సభ్యదేశాలకు ఆసియా-ఆఫ్రికా సంఘీభావ సమితి విజ్ఞప్తి

కైరో నవంబరు 4

రొడీషియాతో తమకున్న సంబంధాలను వెంటనే తెగతెంపులు చేసుకొని రొడీషియా మైనారిటిశ్వేతజాతి ప్రభుత్వానికి బ్రిటన్ యిస్తున్న మద్దతును నిరసించమని ఆసియా-ఆఫ్రికా సంఘీభావ సంస్థ కార్యదర్శి వర్గం సభ్య దేశాలన్నింటికి వేడు విజ్ఞప్తి చేసింది

కైరోలోడియో ప్రసారంచేసిన ఆ విజ్ఞప్తిలో యిలా వుంది:

"అంతర్జాతీయ సంస్థలలో ద రొడీషియా శ్వేతజాతిప్రభుత్వపాతివిద్యాన్ని కాపాడేందుకు బ్రిటన్‌నే ప్రయత్నాలన్నింటిని విఫలం చేయవలసిందిగా అభివృద్ధి కాముక అందరికీ విజ్ఞప్తిచేస్తున్నాం సభ్యత్వంలేని ఆఫ్రో-ఆసియా సంస్థలలో రొడీషియాకు స్థానం కల్పించాలనే ప్రయత్నాన్ని వమ్ముచేయవలసిందిగా కోరుతున్నాం.

దక్షిణ రొడీషియా, దక్షిణాఫ్రికాలలో ఇప్పటికి ఇప్పుడు ఏమీజరిగినా జరుగుతున్నా అందుకుబాధ్యతవహించి బ్రిటన్‌దే రొడీషియా శ్వేతజాతి మైనారిటీ ప్రభుత్వం ఏకపక్షంగా స్వతంత్రత ప్రకటించుకుంటే అందుకుబాధ్యత వహించవలసింది బ్రిటనే. రొడీషియా గనుక ఏకపక్షంగా స్వతంత్రం ప్రకటించుకుంటే ఏర్పడగల పరిణామాలన్నింటికీ బ్రిటన్ బాధ్యత వహించవలసిందే తప్పించుకోలేదు.

శ్వేతజాతి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రొడీషియా స్వాతంత్ర్యంకోసం అనేక ప్రజలు సాగిస్తున్న పోరాటాన్ని బలపరచవలసిందిగా ఆఫ్రివృద్ధికాముకులందరినీ కోరుతున్నాం."

భుట్టో ప్రకటన

తీవ్ర రొడీషియా ఏకపక్ష స్వాతంత్ర్య ప్రకటనను పాకిస్తాన్ గుర్తించిందని విదేశాంగ మంత్రి జుల్ ఎ భుట్టో కరాచీ నుండి మొన్న ఒక ప్రకటన చేశారు

బ్రిటన్ ప్రభుత్వ సూచనలమేరకు, అలాగే మిగతా కామన్‌వెల్త్ దేశాల ఆకాంక్షను మన్నించకుండా రొడీషియా ఏకపక్ష దర్శకత్వానికి పూనుకుంటే ఏమి చేయాలో పాకిస్తాన్ మిగతా కామన్‌వెల్త్‌దేశాలతో ఆలోచిస్తుంది అని భుట్టో అన్నారు.

ఆఫ్రికా - ఆసియా సంఘీభావ పరిరక్షణ దృష్ట్యా ఆఫ్రికా నాయకులతో పాకిస్తాన్ యీ విషయమై సంప్రదింపులు జరుపుతుంది అని ఆయన అన్నారు.

స్మిత్ ఆగ్రహం

రొడీషియాలో సాగుతున్న హింసాత్మకత ప్రచారాన్ని బ్రిటన్ మాది తీరుకు టున్నదని రొడీషియా శ్వేతజాతి ప్రధాని స్మిత్ అన్నారు.

రచ్చే మంగళవారం జరిగే రిపబ్లిక్‌లో స్వాతంత్ర్యప్రకటనకు అనుకూలంగా అందరూ ఓటుచేయాలని విజ్ఞప్తిచేశాడు.

రొడీషియాప్రజలు తాము వాంఛించిన పని చేయకపోయినా అన్ని రకాల ఒత్తిడిలు తీసుకు రావడుతున్నారని ఆయన ఆరోపించారు.

అందరి లాగానే మా హక్కులకోసం మేము పోరాడుతున్నాం న్యాయమైన పద్ధతి దానిని పాటించకపోతే కొన్ని వందల్సార్లతో ఇతర పద్ధతులు అవలంబించవలసివస్తుంది." అని ఆయన బ్రిటిష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సోవియట్ యూదు కవి విడుదల

మాస్కో నవంబరు 5

5 సంవత్సరాల కారాగారశిక్ష అనుభవిస్తున్నట్టోనెప్‌ర్‌డ్‌స్కీని (వయస్సు 24సం॥) విన్న సోవియట్ అధికారులు విడుదల చేశారు.

'దక్షిణాఫ్రికాకుబ్రిటన్ ఆయుధాల సరఫరా నిలపాలి'

లేబరు ప్రభుత్వానికి విజ్ఞప్తి

లండన్, నవంబరు 3

బ్రిటన్ కొత్త లేబర్ ప్రభుత్వం దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి ఆయుధాల సందించే తన పూర్వ ప్రభుత్వ విధానాన్ని వెంటనే విరుపు చేయాలంటూ శాత్యహంకారవ్యతిరేకఉద్యమ కేంద్రం విజ్ఞప్తి చేసింది

వెల్వోర్డ్ ప్రభుత్వం అమలరిస్తున్న, అమానుష విధానాలతో బ్రిటన్ యేగూడం తోమా రాజీపడరాదు. అంటూ వారు కోరారు.

బ్రిటన్‌లోని శాత్యహంకార వ్యతిరేక ఉద్యమం అధ్యక్షురాలు శ్రీమతి బార్బారా కాజిల్ లేబర్ మంత్రివరంలో సభ్యురాలుకూడా వుంది. ఈ ఉద్యమానికి ఆమెచేసిన సేవను ప్రస్తుతిస్తూ వారు ఒక తీర్మానాన్ని ఆమోదించారు

పెకింగ్‌లో సోవియట్ ప్రతినిధివర్గం

పారిస్ నవంబరు 4

సోవియట్-చైనా మిత్రమండలికి చెందిన ప్రతినిధివర మొకటి మాస్కోనుండి పెకింగ్‌కు నేడు చేరుకున్నట్లు నవచైనా వార్తా సంస్థ వెల్లడించింది.

ఈ ప్రతినిధివర్గానికి, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సభ్యుడు, కమ్యూనిస్టు శేషన్లశాఖాంత్రి ఇ ఏ బెర్షేవ్ నాయకత్వం వహించారు పెకింగ్‌లో జరిగే 1917 రష్యా విప్లవ 47 వ వార్షికోత్సవాలలో ఈ ప్రతినిధివర్గం పాల్గొంటుంది.

చైనాప్రధాని చౌ ఎన్‌లై మాస్కో పయనం

సోవియట్ విప్లవ వార్షికోత్సవాల్లో పాల్గొనేందుకు

హాంకాంగ్ నవంబరు 5

చైనా ప్రధాని చౌ-ఎన్-లై ఈ వేళ పెకింగ్ నుండి మాస్కో బయలు దేరారు నవ చైనా వార్తా సంస్థ ప్రకటించింది విదిపెంట చైనా ప్రతినిధి వర్గంకూడా బయలుదేరింది

ఈనెల 7 వ తేదీని మాస్కోలో జరుగనున్న ఆక్టోబర్ సోవియట్ విప్లవం 47 వ వార్షికోత్సవాల్లో పాల్గొనేందుకు చౌ ఎన్ లై నాయకత్వంకింద ఈ ప్రతినిధివర్గం వెళ్ళుతుంది.

ఉపప్రధాని హోలింగ్ కూడా ఈ ప్రతినిధివర్గంలో ఉన్నారని 'నవచైనా వార్తాసంస్థ' తెలిపింది.

చైనా రిపబ్లిక్ అధ్యక్షుడు లీ షావ్ చీ కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వ ఉన్నతాధికారులూ ఈప్రతినిధివర్గానికి పెకింగ్ విమానాశ్రయంలో వీడ్కోలు ఇచ్చారు.

తొలివార్త

రష్యా అక్టోబరు విప్లవం 47 వ వార్షికోత్సవంలో పాల్గొనేందు చైనా ప్రధాని చౌ-ఎన్-లై నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం మాస్కోకు వెళ్ళనున్నట్లు ఇక్కడ వార్త వెలువడింది పెకింగ్‌నుండి ఈ వార్త అందినట్లు నవచైనా వార్తాసంస్థ నిన్న పారిస్‌లో వెల్లడించింది.

1961 అక్టోబరులోనే చౌఎన్‌లై రష్యా వెళ్ళడం ఇదే మొదటిసారి

1961 లో జరిగిన సోవియట్ పార్టీ 22 వ మహాసభలో చైనా సౌహార్ద ప్రతినిధివర్గ నాయకత్వంచేసి చౌఎన్‌లై పాల్గొన్నాడు.

అయితే, ఆ మహాసభ పూర్తిగాకమునుపే ఆయన హఠాత్తుగా స్వదేశానికి వెళ్ళిపోయారు.

రష్యా విప్లవ 47 వ వార్షికోత్సవం

దేశదేశాల కమ్యూనిస్టు ప్రతినిధి వర్గాల రాక

మాస్కో, నవంబరు 4

రష్యా విప్లవం 47 వ వార్షికోత్సవానికి ఆహ్వానితులైన వివిధ దేశాల కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధివర్గాల జాబితాను ఇజ్వెస్తియా వేఒ ప్రకటించింది.

ఇప్పటికివ్వడే బల్గేరియా ఉత్తరకొరియా ప్రతినిధి వరాలు మాస్కో చేరాయి వీరుగాక హంగరీ ఉత్తర వియత్నామ్ తూర్పుజర్మనీ ప్రభు చైనా ఉత్తర కొరియా ఫ్రాన్స్ మంగోలియా బోలెండ్ రుమేనియా ఆస్ట్రేలియా యుగోస్లావియా /మొదలైన దేశాల ప్రతినిధివర్గాలు మాస్కో రానున్నాయి

తీవ్రమౌతున్న ఆహార సంక్షోభం యస్ యస్. పి. చైర్మన్ ప్రకటన

ఎర్నాకులం నవంబరు 5

రాష్ట్రంలో ఆహార సంక్షోభం తీవ్రరూపం ధరిస్తున్నదని కేరళ సంయుక్త సోషలిస్టుపార్టీ చైర్మన్ శ్రీ కె చంద్రశేఖరం నేడిక్కడ ఒక ప్రకటన చేశారు

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలోను ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలోను బియ్యంధరలు వివరీతంగా పెరిగిపోయాయని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు

కేరళకు వెంటనే అదనపు బియ్యం విల్వలను విడుదల చేయవలసిందిగా రాష్ట్రమంతటా అనధికార రేషనింగు ప్రవేశ పెట్టమని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించవలసినదిగానూ కోరుతూ శ్రీ చంద్రశేఖరన్ కేంద్ర ఆహారమంత్రికి తంతికూడా పంపారు

శ్రీ వేంకటేశ్వర, ఉస్మానియా సెనెట్ ఎన్నికలు

ప్రతిపక్షనాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రకటన

హైదరాబాద్, నవంబరు 5

ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రివెంకటేశ్వర్లు, శ్రీ వేంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనెట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభినాయకత్వంలో కమ్యూనిస్టుపక్ష సభ్యులు పోటుచేయవలసిన వద్దతిని వివరిస్తూ ఈక్రింది ప్రకటన చేశారు:

'శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ సెనెట్ ఎన్నికలలో కాంగ్రెస్ వి శే ఆదినారాయణ రెడ్డి పార్టీ తరపున పోటీ చేయుచున్నారు ఆయనకు గద్దరగా నామినేషను వేసిన కాంగ్రెస్ సభ్యుడయ్యగారు వంటివి ఉపసంహరించుకోవడానికి ఎత్తరు పకాలంలో చేరనందున వారిపేరుకూడా మీకు పంపే బ్యాలట్ పేపరులో వుంటుంది కనుక మీరు పూల సుబ్బయ్యగారికే ఓటుచేయకుండా, వి శే ఆదినారాయణరెడ్డి గారికే మొదటి ఓటు గుర్తు '1' పెట్టి, వేంకటేశ్వర యూనివర్సిటీకి నవంబరు 6 వ శే దీ లో గా బ్యాలట్ పేపరు అందునట్లుగా వంపండి బ్యాలట్ పేపర్లు మీకు పోస్టు చేయడ్డాయి వాటిని మీరు మీ అభ్రను ప్రదేశంలో వుండి తీసుకొనండి

అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీకి కామ్రేడ్ నల్లమలగిరి ప్రసాదరావు పోటీచేస్తున్నారు కనుక మీ మొదటి ఓటుగుర్తు '1' ప్ర సా ద రావుగారి పేపరు తెరుకుగా పెట్టి బ్యాలట్ పేపరును ఉస్మానియా యూనివర్సిటీకి 27-11-64 తేదీలోగా అందునట్లుగా వంపాలి మీకు బ్యాలట్ పేపరు రాగానే పైవిధంగా మార్కుచేసి అశ్రద్ధచేయకుండా వెంటనే వంపండి అలా వంపనట్లు పార్టీ ఆఫీసునకు కూడా ఉత్తరం వ్రాయండి"

జాన్సన్‌కు సోవియట్ నాయకుల సందేశం

ప్రపంచ ఉద్రిక్తత సడలింపుకు రష్యా సర్వదా సిద్ధమని ప్రకటన

మాస్కో, నవంబరు 4

జాన్సన్‌ను అభినందించుతూ సోవియట్ యూనియన్ అధ్యక్షుడు మికోయాన్ ప్రధాని కొసిగిన్‌లు సందేశం పంపారని టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

ప్రపంచ ఉద్రిక్తత సడలించడానికి సోవియట్ రష్యా ఎల్లప్పుడూ కృషి చేస్తుంది."

నకల దేశాలతో సౌహార్ద సంబంధాలు కలిపి వుటానికి అంతర్జాతీయ సమస్యలను సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవడానికి సర్వదా కృషి చేస్తుంది.

అమెరికా రష్యా ప్రజల మైత్రీబంధాల దృష్ట్యా అమెరికా రష్యాల మధ్య సంబంధాల అభివృద్ధికి మేము ఎల్లవేళ పనిచేస్తాం"

ఈవిధంగా ఉస్మానియా యూనివర్సిటీకి కామ్రేడ్ నల్లమలగిరి ప్రసాదరావు పోటీచేస్తున్నారు కనుక మీ మొదటి ఓటుగుర్తు '1' ప్ర సా ద రావుగారి పేపరు తెరుకుగా పెట్టి బ్యాలట్ పేపరును ఉస్మానియా యూనివర్సిటీకి 27-11-64 తేదీలోగా అందునట్లుగా వంపాలి మీకు బ్యాలట్ పేపరు రాగానే పైవిధంగా మార్కుచేసి అశ్రద్ధచేయకుండా వెంటనే వంపండి అలా వంపనట్లు పార్టీ ఆఫీసునకు కూడా ఉత్తరం వ్రాయండి"

రాష్ట్రమంతటా అనధికార రేషనింగ్

కొట్టాయం నవంబరు 4

కేరళరాష్ట్రంలో అనేక సంవత్సరాలపాటు అనధికార రేషనింగ్ కొనసాగనున్నట్లు కేరళ ప్రభుత్వనలహాదారు శ్రీ ఆర్ ప్రసాద్ నేడిక్కడ పత్రికల వారికి తెలియ జేశారు

ప్రస్తుతం వ్యక్తి ఒక్కింటికి దినసరి యిచ్చే బియ్యం రేషన్ పరిమితిని హెచ్చించడం సాధ్యంగాదని కూడా ఆయన అన్నారు వచ్చే వారం నుండి బియ్యం రేషన్‌తో పాటుగా 8 ఔన్సుల గోధుమలు, గోధుమపిండి కూడా యివ్వడం జరుగుతుంద ఆయన చెప్పారు

ఈనెల 16 వ తేదీకల్లా రాష్ట్రమంతటా అనధికారరేషనింగ్ విధానం పూర్తిగా అమలులోకి వస్తుందని ఆయన అన్నారు.

తీవ్రమౌతున్న ఆహార సంక్షోభం యస్ యస్. పి. చైర్మన్ ప్రకటన

ఎర్నాకులం నవంబరు 5

రాష్ట్రంలో ఆహార సంక్షోభం తీవ్రరూపం ధరిస్తున్నదని కేరళ సంయుక్త సోషలిస్టుపార్టీ చైర్మన్ శ్రీ కె చంద్రశేఖరం నేడిక్కడ ఒక ప్రకటన చేశారు

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలోను ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలోను బియ్యంధరలు వివరీతంగా పెరిగిపోయాయని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు

కేరళకు వెంటనే అదనపు బియ్యం విల్వలను విడుదల చేయవలసిందిగా రాష్ట్రమంతటా అనధికార రేషనింగు ప్రవేశ పెట్టమని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించవలసినదిగానూ కోరుతూ శ్రీ చంద్రశేఖరన్ కేంద్ర ఆహారమంత్రికి తంతికూడా పంపారు

గ్రోమికో అభినందన

మాస్కోలోని అమెరికా రాయబారిని సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికో కలుసుకొని జాన్సన్ విజయానికి తన అభినందనలు అందచేసారు

రాధాకృష్ణన్ సందేశం

న్యూఢిల్లీ నవంబరు 4

భారత రాష్ట్రపతి రాధాకృష్ణన్ పంపిన అభినందన సందేశం ఇలా వుంది.

మీ దృఢమైన నాయకత్వంలో అమెరికన్ ప్రజలు తమ ప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంలో మా హృదయపూర్వక అభినందనాన్ని స్వీకరించండి.

ప్రపంచ శాంతి, అభివృద్ధి వివిధ దేశాల మధ్య సహకారం మొదలయిన ఆశయాల సాధనకు ఉభయదేశాలమధ్య ఇతోధిక స్నేహ కారాలు అభివృద్ధి కావాలని కాంక్షిస్తున్నాం.

జాన్సన్ విజయానికి సంతోషిస్తూ జపాన్ విదేశాంగ శాఖ అభినందన సందేశం పంపింది. జపాన్ సోషలిస్టు పార్టీ కూడా సంతోషాన్ని వ్యక్తంచేసింది.

జాన్సన్ విజయం అమెరికన్ ప్రజల విజ్ఞతకు విజయం అని రద్ది రా జ కీ య వర్గాలు వ్యాఖ్యానించాయి.

జాన్సన్ విజయం శాంతికి విజయమని గ్రీన్ ప్రధాని కాడెక్ వెలో అన్నారు.

ఇటలీ సోషలిస్టునాయకుడు జాన్సన్ విజయంపై వ్యాఖ్యానిస్తూ అమెరికన్ ఓటర్లు వరిపైన అభ్యర్థిని గెలిపించారు అన్నది.

శ్రీ శాస్త్రి సందేశం

అమెరికా అధ్యక్ష పదవికి అత్యధిక మెజారిటీ ఓట్లతో ఎన్నికైన జాన్సన్‌కు ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి నేడు అభినందన సందేశం పంపారు భారత - అమెరికా దేశాల మధ్య

(మిగతా 6 వ పేజీలో)

కనిపించుట లేదు

వల్లభనేని నత్యనారాయణ వయస్సు 16 సం॥ 12-10-64 నుండి తన పదులేదు దానధర్మాయ పోర్తిపారము చదువుచున్నాడు పై వ ద్దవరసలో రెండువందల్ల కొంచెము ఎత్తు తిరవాని తీసుకొనివచ్చినవారికి తగు బహుమాన మివ్వబడును.

నత్యనారాయణా! నిన్నుగురించి అందరు దారి దిగులుగా యున్నారు నీవు వెంటనే ఇం టికి తిరిగిరావలయును డబ్బు కావాలంటే పంపుతాము

వల్లభనేని చినరంగయ్య, (తండ్రి)
కాకరవాడ, చేవూయిపోస్టు, కైకలూరుతాలూకా, కృష్ణాజిల్లా

జాన్సన్ విజయం

దక్షిణాది సర్వోదయకు బయలుదేరేముందు ప్రధాని శాస్త్రి రాష్ట్రపతి రాధాకృష్ణను కలుసుకున్నారు



ద్రవ్యోకతో రేయువాడు:
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి 58
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT (P) 631 TL Greens Ad 1g.

విశాలాంధ్ర

పాకిస్తాన్ ఎన్నికల్లో పాలకవర్గ హింసాకాండ

ఫిబ్రవరి 5 పాకిస్తాన్‌లో మొదటి మూడు రోజుల ఎన్నికల ఘట్టాల్లో 8 మంది మరణించినట్లూ 40 మంది గాయపడినట్లూ వార్తలు తెలుపుతున్నాయి

పాక్ నియంత అయూబ్‌ఖాన్‌కు వ్యతిరేకంగా ఉద్యక్ష స్థానానికి పోటీ చేస్తున్న కుమారి ఫతిమాజిన్నా ఎన్నికల్లో పాలకవర్గ హింసాకాండను నిశితంగా విమర్శించుతూ ప్రకటన చేసింది అధికార పక్షమైన ముస్లింలీగ్ బాలబోట్లు ఓడిపోయిందనీ అనుచిత పద్ధతులకు దిగుతూందనీ, ఆమె విమర్శించింది

ఖుటార్ గ్రామంలో ఒక కుమ్మరి ఎన్నికల్లో పోటీచేసి, చేనేత డిమాక్రేట్‌గా గెలుపొందాడు విజయానంతరం ఊరేగింపు జరుగుతుండగా పాలకవర్గ ముఠా తుపాకి కాల్పులకు అతడు బలైపోయాడు

షేఖ్ ఎురాన సమీపంలోని గ్రామంలో విజయం పొందిన వ్యక్తికి చెందిన ఇద్దరు రైతులు పొలంలో పని చేసుకుంటుండగా ఓడిపోయిన ముఠా ఖూనీ చేసింది ఇలాంటివే మరెన్నో దారుణమైన ఘటనలు జరిగిపుండవచ్చు

పేనెక్ డిమాక్రేట్ల ఎన్నికల పత్రిమ పాకిస్తాన్‌లో ప్రారంభమయింది ప్రదమదశ ఎన్నికల ఫలితాలు ఆయూబ్‌ఖాన్‌కు అనుకూలంగా లేనందున పాలకవర్గం తమ నిజస్వరూపమైన ఫాసిస్టు సైనికాధికార పద్ధతులను అమలు జరుపడానికి తయారవుతూంది పెన పేర్కొన్న ఘటనలన్నీ ఆదే ధోరణిని వ్యక్తం చేస్తున్నాయి

పేనెక్ డిమాక్రేట్ల ఎన్నికలు నవంబరు 6వ తేదీవరకు పశ్చిమపాకిస్తాన్‌లో కొనసాగుతాయి 10 వ తేదీ నుంచి తూర్పు పాకిస్తాన్‌లో ప్రదమ దశ ఎన్నికలు జరుగబోతున్నాయి

ప్రతిపక్షాలన్నీ కలసి మిస్ ఫాతిమా జిన్నాను అధ్యక్ష అభ్యర్థిగా బలపరుస్తున్నాయి అందుచేత పాకిస్తాన్ ప్రజాస్వామికంలో నిరంకుశ పరిపాలనను తొలగించి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించుకోవాలనే ఆకాంక్షలు ప్రజ్వరిల్లాయి మొదటిమూడురోజుల ఎన్నికల ఫలితాలను అందుకు

విశ్లేషించవచ్చు

కాగా ఆలాంటి ప్రజాస్వామ్య పునరుద్ధరణను అయూబ్‌ఖాన్ అవకాశ మివ్వదలచలేదు ప్రత్యర్థుల గెలుపును సహించేది లేదని నిర్ధారించేందుకు ప్రజలను భీతిగొల్పి తనకు అండగావున్న ముస్లింలీగ్‌ను గెలిపించుకొనే దృష్టితో హింసాకాండను అమలుజరిపేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు స్పష్టంగా ద్యోతక మవుతోంది

తూర్పు పాకిస్తాన్‌లో రాష్ట్రీయ వ్యాపితంగా 25 రోజులనుంచి జూట్ కార్మికులు సమ్మె జరుగుతోంది గత నెలలో ఖుల్నా సమీపంలో జూట్ కార్మికుల ఇళ్ళపై దాడిచేసి 400 మందిని దారుణంగా ఖూనీ చేసినందుకు అసమ్మతిగా ఈ సమ్మె కొనసాగుతోంది తూర్పు పాకిస్తాన్‌లోని మూడు ప్రధాన శ్రేణుల కార్మిక సంఘాలు పై సమ్మెను బలపరుస్తున్నాయి అంశాలుకూడా రాష్ట్రీయ వ్యాపితంగా సార్వత్రిక సమ్మెనుకూడ జరిపారు

వంచనమైన పరోక్ష ఎన్నికల తతంగాన్నిఖాడ ఒకవైపున వమ్ము చేసేందుపు, దౌర్జన్యాలకు పాల్పడుతు ద్వారా ప్రజలను భయభ్రాంతులను చేసి తిరిగి అధికారంలోనికి వచ్చేందుకు నియంత అయూబ్‌ఖాన్ ప్రయత్నించుతున్నాడు గతంలో సామ్రాజ్యవాదుల కాజేదారుగా వ్యవహరించిన ముస్లింలీగ్ మాత్ర మే ఆయూబ్‌ను సమర్థించుతున్నది తక్కినపాకిస్తాన్ రాజకీయ పక్షాలన్నీ, ప్రజాస్వామ్యవాదులంతా ఫతిమా జిన్నాను బలపరుస్తున్నారు

కార్మికవర్గం సైతాంగం, విద్యార్థులు, మధ్యతరగతి జనసామాన్యం, తమ దేశంలో ప్రజాస్వామ్యాన్ని ప్రత్యక్ష ఎన్నికలను పునరుద్ధరించుకోవాలని కోచుతున్నమాట వాస్తవం అందుచేత ఎన్నికలు ఏమాత్రం న్యాయంగానూ, స్వేచ్ఛాయుతంగానూ జరిగిన పట్టికి నియంత అయూబ్‌ఖాన్ పరాజయం తథ్య మనడంలో సందేహంలేదు

నియంత పాపిను దౌర్జన్యకాండను ఎదుర్కొని పాకిస్తాన్ ప్రజలు తమ దేశ భవిష్యత్తును తామే నిర్ణయించుకో గలరని ఆశించుదాము

కాంగ్రెసు సాధారణ కార్యకర్తలలో వ్యక్తమౌతున్న గుత్తవ్యతిరేక ధోరణి

కాంగ్రెసుపై మితవాద గుత్తవరాల పట్టుకు వ్యతిరేకంగానూ, బ్యాంకుల జాతీయ కరణవంటి కోర్కెల కొరకు, సాధారణ కాంగ్రెసు వాదులలో బలీయమైన కోర్కె వ్యక్తమౌతున్నది ఉత్తర ప్రదేశ్‌లో పెద్దయెత్తున జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సదస్సులోని తీర్మానాలే ఇందుపు తార్కాణం కొ ఇది చాలపు కొ కాంగ్రెసులోవలఉన్న ప్రజాతంత్రవాదులు, కాంగ్రెసు వెలుపలవున్న ప్రజాతంత్రవాదులు వేర్వేరు వేదికలపై ఒకే విధమైన కోర్కెలను వ్యక్తంచేసే దశనుండి ఉమ్మడి వనుసన్యలపై, ఉమ్మడి కార్యాచరణ ప్రాతిపదికపై జాతీయ ప్రజాతంత్ర ఐక్యతను నిర్మించవలసిన అవసరం ఎంతో ఉంది

గుంటూరులో ఎ. ఐ. సి. సి. సమావేశం జరుగవున్నది పరిపాలక పార్టీ అన కాంగ్రెస్ ఏ మేరంలో వదయనిస్తున్నదనే ప్రశ్నను దారత ప్రజలు సహజంగానే అనుగుతున్నారు ఇట్టి ప్రశ్న ప్రజలను ఎదుర్కోవటం ఇదే మొదటి సారికాదు అరుపసారి కాదు అయితే ఒక తేడా ఉంది స్వాతంత్ర్యం సంపాదించిన తరువాత ఏ సారూ వ్యక్తిం చేయనంత శక్తివంతంగా సాధారణ కాంగ్రెసు వాదులే ఈ ప్రశ్నను వేస్తున్నారు వెనుకటికి ఇప్పటికి ఇదే తేడా

ఉత్తర రాష్ట్రాల కాంగ్రెసు కార్యకర్తల సదస్సు (అతివాద సదస్సు) ద్విల్లో జరిగిన తర్వాత ఉత్తర్‌ప్రదేశ్ ఎంతో, బీహారులో కాంగ్రెసు కార్యకర్తల సదస్సులు ఒకేసారిగాలు కాంగ్రెసు సాధారణ కార్యకర్తలలో పేర్కుడిని తీవ్రమైన అలజడికి ఈ సదస్సులు తార్కాణం.

కాంగ్రెసులో అతినాదంపై మొగుసీసుకు రావటానికి జరుగుతున్న ఈ ఉద్యమాన్ని, 'సంవలనం'అని ఉద్యమ కార్యకర్తలు అంటు నారు గ్రామీణ వట్టణ ప్రజాసీకంలో కాంగ్రెసు ప్రభుత్వాలపట్ల తీవ్రమైన అన తృప్తి పేర్కుది ఉన్నదని కాంగ్రెసు కార్యకర్తలు గుర్తిస్తున్నారు, సాధారణ ఎన్నికలు త్వరలో రానున్నాయి, ఇవిూ ఈ సదసుకు ముఖ్య కారణం కావచ్చు

కాని ఎన్నికలలో కాంగ్రెసు మరింత కల్మషరహితంగా కనబడా లనే గుర్తింపు ఒక్కటే ఈ ఉద్యమానికి కారణం అని త్రోసిపుచ్చటం, ఈ అలజడి వెనుకవున్న శోదక శక్తిని మరచిపోవడమే అపుతుంది

అతివాద కాంగ్రెసు వాదులైన శ్రీ కె. డి. మాళవీయా వంటివారు ఈ సదస్సు లన్నిటి రోసు వ్రమువపాత్రవహించటం యాదృచ్ఛికం కాదు. సోషలిజంపై మరింత నేరుగా ఆంగ్లం వేసుకుంటూ ముందుపు పోవాలని ఈ సదస్సులన్నీ నొక్కిచెప్పాయి

సోషలిజాన్ని గురించి ఈ గదస్సు కార్యకర్తలలో అంగీకరించలేక పోయినప్పటికి ఈ సదస్సు కార్యక్రమాలను, తర్కనను స్థూలంగా పరిశీలించితే ఒక అశం దోరవుపు భావాలను దృఢంగా విపర్యించాసు జనసామాన్యం పడుతున్నది కాంగ్రెసులు కలంకనయత్నాలు రైతు సెన్సస్‌లాంటి అధిక లాభాలపై పెత్తనాన్ని అంతంచేయాలనే బలమైన కోర్కె కాంగ్రెసు కార్యకర్తలలో ఈ సదస్సుల్లో పాలొన్న ప్రతినిధులందరిలోనూ వ్యక్తమైంది

బ్యాంకులను జాతీయంచేయాలని, ఆహార ధాన్యాల టోకువ్యాపారాన్ని జాతీయం చేయాలనే డిమాండ్ ఈ సదస్సుల్లో పాలొన్న ప్రతినిధులందరిలోనూ వ్యక్తమైంది

బ్యాంకులను జాతీయంచేయాలని, ఆహార ధాన్యాల టోకువ్యాపారాన్ని జాతీయం చేయాలనే డిమాండ్ ఈ సదస్సుల్లో పాలొన్న ప్రతినిధులందరిలోనూ వ్యక్తమైంది

శ్రీరామేశ్ చంద్ర

ని తదితర ప్రజాతంత్ర వంస్కరిణాలు అమలుజరిపాలని ఈ సదస్సులు తీర్మానాలు చేశాయి దేశంలోని కమ్యూనిస్టు తదితర ప్రజాతంత్రవాదులందరూ ఈ కోర్కెలనే వ్యక్తంచేస్తున్నారు రైతెన్సులు ఎర్పాటు ఉన్నవారి సెందరినీ కాంగ్రెసులో భాద్యతాయుత స్థానాలనుండి కొంగి దూరి లోపే దినిజెన్ కాంగ్రెసు కార్యకర్తల సదస్సు తీర్మానించింది.

సోషలిజం విదేశీ భావన కాదు

బెనారస్ సదస్సులో మితవాద భావాలు గల ఒక కాంగ్రెసువాది మాట్లాడుతూ, సోషలిజం విదేశీ భావమని ఆట్టి విదేశీ నినాదాలను ఆసనరిచటంలేదు మన స్వంత పాంప్రదాయాలైన, ఆదరణపైన ఆధారపడాలని అన్నాడు, ఆసియ్యుట అనేక మంది ప్రతినిధులు లేది ఒకరిపెంట ఒకడు అతని ప్రతిభాషణ్ కాంగ్రెసులోనూ పేదరిక పోయిన చుట్టూ తగాదాలముండి కాంగ్రెసులోని ప్రజాతంత్ర శక్తులను ఏలా పై ఒడయాలని ఆశక్తుల అభివృద్ధికి కాంక్షి చేసే ప్రతి ఒక్కడు ఎదురు చూస్తున్నాడు

ఈ శక్తులు, ముఖ్య తగాదాల నుండి పైట పడక, ఏదో ఒక ఎజండాపై ఆధారపడితే ఒక నిర్దిష్ట కార్యక్రమంపై ఆధారపడకపోతే ఇవి ముఖ్య ప్రాతిపదికపై, ఎన్నికలలో అభ్యర్థిత్వాలకై పెనుగులాట మిగులుతుంది.

(అతివాద నిరాదాయి ఎండుకు ఒక చుట్టుగు మాత్రమే అపుతాయి మంత్రివర్గ వ్యతిరేక ముఖ ఏ రాష్ట్రాల లోనైనా ఈ వినిదాలను తేలికగానే వాడుకోవచ్చు)

ఐక్య సంఘటన మాటేమిటి?

మరొక ప్రధాన సమస్యకూడా ఉంది. కాంగ్రెసులోని మితవాద, గుత్తవర్గాలకు వ్యతిరేకులు అని వీరిని ఏలవడమే మరింత ఉపయోగంగా ఉంటుందేమో) కాంగ్రెసు వెలుపల ఉన్న ప్రజాతంత్ర శక్తులతో సంబంధాలేకుండా అనలు అభివృద్ధి చెందగలవా? ఉమ్మడి విధానాల ప్రాతిపదికపై ఉమ్మడి కార్యాచరణ ఆవశ్యకత లేనా? బ్యాంకుల జాతీయ వంటి తీర్మానాలను తమ వేదికలనుండివారు చేసినంత మాత్రాన కాంగ్రెసు వెలుపలగల ప్రజాతంత్రవాదులు తమ స్వంత వేదికలనుండి ఆదే విధమైన తీర్మానాలు చేసినంత మాత్రాన సరిపోతుందా?

కాంగ్రెసులోవల, వెలువల ఉన్న మితవాద శక్తులను శక్తివంతంగా ప్రతిఘటించాలంటే ఉమ్మడి సమస్యలపై, ఉమ్మడి కార్యాచరణ ద్వారా జాతీయ ప్రజాతాంత్ర శక్తులమధ్య ఐక్యతను విస్తృతపరచవలసి ఉంటుంది ఈ విషయం విస్మరిస్తే, ప్రజాతాంత్ర శక్తులను పరస్పరం దూరంగా ఉంచటానికి కారణమైన, ఒంటెత్తు విధానంతో కూడిన అసమానాలను విసర్జించటానికి ఇది ఎంత త్వరగా జరిగితే దేశవిపక్షత్తుకు అంత మేలు. (న్యూ ఏజ్ నుండి)

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు కార్యకర్తలలో సంచలనం

బ్యాంకులు జాతీయం చేయాలనే కోర్కెకు అండదండలు

లక్నో నవంబరు 5

యు పి కాంగ్రెస్‌లోని అధికార, అనధికార ముఠాలమధ్య ఒకరినొకరు పూర్తిగా నాశనం చేసుకోవాలనీ, అధికార పదవు లన్నింటినీ ఎవరికి వారు తమ ముఠా హస్తగతం చేసుకోవాలని కొట్లాడు తుంటూ వుండగా, మరోవైపక్క యు పి కాంగ్రెస్ కార్యకర్తలలో నూతన ఆలోచనా ధోరణి తన్నిస్తున్నది

యు పి. కాంగ్రెస్ అధ్యక్షుడు త్రిపాఠీ అధ్యక్షతన గత మానంలో రాష్ట్రంలో మూడు ప్రాంతీయ కాంగ్రెస్ మహాసభలు జరిగాయి పైజాబాద్ వారణాసి కాన్పూరు కేంద్రాలలో ఈ సభలు జరిగాయి సుమారు 20 జిల్లాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు ఈ సభలకు హాజరయ్యారు. మూడు సమావేశాలకు కలిసి మొత్తం 15 వేల మంది కాంగ్రెస్ కార్యకర్తలు హాజరయ్యారు

ఈ సమావేశాల ఉద్దేశ్యాలను త్రిపాఠీ వివరించుతూ "యు పి కాంగ్రెస్‌లో ప్రవేశించిన ముఠా తగాదాలు గ్రూపు తత్వంవల్ల కాంగ్రెస్‌కు నష్టంతో సంబంధాలు తెగిపోయాయి కాంగ్రెస్ విర్వీర్య సంస్థగా మారింది ప్రజలలో పోయిన సంబంధాలను తిరిగి తెచ్చుకోవడానికి ఈ సభలు జరుగుతున్నాయని"అన్నాడు.

యు పి కాంగ్రెస్ నూతన కార్యదర్శులు హెచ్ యన్. బహుగుణ, గోవిందసాహేబు కూడా ఇటువంటి భావాలనే వ్యక్తపరిచారు

మాజీ ఉమీందార్లకు యిచ్చే భరణాలను ఆపుచేసి వ్యవసాయ ఉత్పత్తిని పెంచేందుకు దిన్నుమధ్యతరగతి రైతులకు పిలిచా వరుసతి భోజనాలకు ఇవ్వరాదు.

వాణిజ్యవర్గాలు, బొమ్మాపొడులు ఆహార ధాన్యాదుల విత్పావనర వస్తువుల అమ్మకం ఎవయ లో జరుపుతున్న అక్రమాలను ఏకరువు పెట్టాయి. ఈ సభలు జరిగిన సుమారు 20 జిల్లాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు ఈ సభలకు హాజరయ్యారు. మూడు సమావేశాలకు కలిసి మొత్తం 15 వేల మంది కాంగ్రెస్ కార్యకర్తలు హాజరయ్యారు

ఈ సమావేశాల ఉద్దేశ్యాలను త్రిపాఠీ వివరించుతూ "యు పి కాంగ్రెస్‌లో ప్రవేశించిన ముఠా తగాదాలు గ్రూపు తత్వంవల్ల కాంగ్రెస్‌కు

కార్మిక రంగం

బోనస్ విషయంలో:

ప్రభుత్వరంగంలో వున్న రోడ్ రవాణా కార్మికులకు అన్యాయం

వారికి కూడా బోనస్ వర్తింపజేయాలని రోడ్ ట్రాన్స్‌పోర్టు పనివారి ఫెడరేషన్ ఆందోళన

ఇండియన్ రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ కార్యదర్శివర్గం ప్రభుత్వ రోడ్డు రవాణా పరిశ్రమలోని కార్మికులకు బోనస్ విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ, యీ క్రింది వక్తికా ప్రకటన చేసింది

ప్రభుత్వ రంగంలోని రోడ్డు రవాణా కార్మికులు బోనస్ విషయంలో విశృంఖలమైన వివక్షకు లవుతున్నారు వ్యవసాయేతర రంగంలోని యీ కార్మికులకు మాత్రమే బోనస్ కమిషన్ సిఫార్సులు వర్తించకుండా చేయడం సరికాదు.

4 ప్రభుత్వ రవాణా సర్వీసులకు 'ప్రతా వసర సర్వీసు' అనే నిర్వచన వర్తింపజేయ బడుతున్నా, వాటిలో ఇతోధిక లాభాలవస్తూనే వున్నవి. తీ లాభాలలో కొంత భాగం రాష్ట్ర ప్రభుత్వాలకు చెందుతున్నవి.

5 ఇతర పరిశ్రమలతో పోలిచూస్తే రోడ్‌రవాణాలో వేతనాలస్థాయి చాలాతక్కువ తీ పరిశ్రమలో 28½ లక్షల మంది పనివారు వున్నా జాతీయస్థాయిలో వేతన వ్యవస్థను క్రమబద్ధం చేసేందుకు వేజ్ బోర్డు లాంటి ఏర్పాటు కీడీ జరగనేలేదు ఇక ప్రభుత్వ రంగంలోని రవాణా విభాగానికి బోనస్ కూడా వర్తింపజేశాకే, ఇతర పరిశ్రమలలో వేతనాల వ్యత్యాసం మరింత పెరుగుతుంది.

పై పరిస్థితి అంతటి దృష్ట్యా బోనస్ కమిషన్ సిఫార్సులను ప్రభుత్వం పరిధిని తీసుకు రోడ్డు రవాణా కార్మికులు తమశ్రీవ్ర అసమ్మతి తెలియజేస్తున్నారు కమిషన్ లో టీ యం ప్రతినిధులు ప్రవేశపెట్టిన సూత్రం ప్రకారమే తమకు బోనస్ రావాలి వారు డిమాండు చేస్తున్నారు.

ఆ సంవత్సరాదాయంలో 1/12 వ భాగం కనీస బోనస్ యివ్వాలి

ఆ బోనస్ విద్రోహణకు నికరమైన మిగులు శేల్పేటందుకు యీ క్రింది పద్ధతి అవలంబించాలి.

పరిశ్రమ మొత్తం లాభంలో అదుగుదల నిధి (2) బోనస్ చాటాలను మినహాయించి చెల్లింపబడిన మూలధనంమీద 6 శాతం (3) రిజర్వులక్రింద 2 శాతం శేటాయింపు (4) బోనస్ మొత్తంపోగా, మిగులు లాభాలపై స్టాచ్యుటరీ యింక్ంటా క్సు విధింపు తీ సూత్రం మేరకు మిగిలిన మొత్తంలో 60 శాతం నగదు బోనసు యివ్వాలి. గరిష్ఠ పరిమితి వుండరాదు

విజ్ఞప్తి

రోడ్డురవాణాపరిశ్రమలోని యూనియన్లన్నీ ముఖ్యంగా ప్రభుత్వ పరంగానూ మున్సిపాలిటీల పరంగానూ విస్తరించబడిన తున్న రవాణా సంస్థల యూనియన్లు యిందుకు అందోళన చేయాలని తమ మెమోరాండాలను తయారుచేసి ఆయా సంస్థల మేనేజిమెంట్లకూ కేంద్ర రాష్ట్ర కార్మిక మంత్రులకూ అందజేయాలని సమాచార విజ్ఞప్తి చేస్తున్నది

షోలాపూర్ మిల్లు కార్మికులు 78 మంది నిరాహారదీక్ష

షోలాపూర్ నవంబరు 4

షోలాపూర్‌లో 18 వేలమంది కార్మికులు పనిచేసే శోశిమిర్‌సుతకక్షణం ప్రభుత్వం చేవట్టాలని 10 మాసాలనుండి పనిచేకవున్న కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ యివ్వాలనీ కోరుతూ కలెక్టరు కార్యాలయం ముందు శ్రీ మదార్ పెంకప్ప ఎం ఎల్ ఎ మృత్యు వీ డు డు శ్రీ వి ధ శెట్టి బుమారుడు శ్రీ కంకరవ్వగార్ల నాయకత్వాన మిల్‌లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు కొందరు శ్రీలతో సహా 78 మంది నవంబరు రెండవ తేదీ ఉదయంనుండి 24 గంటలపేపు నిరాహారదీక్ష బూనారు

ఈ మిల్లు యజమాని శ్రీ మూర్తి ఇంతకు ముందు ప్రభుత్వం నుండి ఒక కోటి రూపాయలు వుచ్చుకొని ఈ వ్ర కా రం గా మిల్లు మూసివేశాడు ఇపుడాక మున్సిపాలిటికి పవర్‌హౌస్‌లకు దాలా డబ్బు చెల్లింపాల్సి వుంది గింజల రవాణా పెరిగిన వ్రస్తుతస్థితిలో కార్మికులు జీవించలేక పాతున్నారని నిరుద్యోగులుగాయన్న కార్మికులు జీవించడానికి కనీ నం ప్రావిడెంట్ ఫండ్‌నైనా యివ్వాలని సభలద్వారా వారిగోపుదల్వారా ఇంతకుముందు ప్రభుత్వం దృష్టికి తేవడించి, కాని ఫలితం శూన్యం అయినందున ఇలా వారు నిరాహార దీక్ష వహించారు.

అంతకుముందు ఆక్టోబరు 31 న సుధాస్ చాక్‌లో సభ జరిపారు ఆ సభలో తులకర్ణి బేరిమా, రణశృంగాలే, తుకారాంబాబ్, బాబా పుసల్‌కర్, మంచూర్ పెంకప్ప ఎం. ఎల్. ఏ గార్లు ఉపన్యసించారు.

ఇంజిన్ ఫిట్టర్ మృతి

గూడూరు, నవంబరు 3

నెల్లూరుజిల్లా తూలూరుపాడు, నిత్యకల్యాణి హైస్కూలైన వద్ద ఆక్టోబరునెం 31 న ఉదయం ఇంజన్ పిట్టరు షేక్ ఆజీజ్ ఉదయం యధా ప్రకారం కార్మికులతోకలిసి గనిలో దిగి పని చేస్తుండగా ఎలక్ట్రిక్ షాక్ తగిలి గనిలోని మరణించాడు ప్రమాదము భూమి మట్టము నకు 800 అడుగుల లోతున జరిగింది

కర్నూలు హోటల్ కార్మికులకు బోనసు

కర్నూలు, నవంబరు 2

కర్నూలు హోటల్ వర్కర్స్ యూనియన్ 18 కోర్కెలు మెమోరాండాన్ని యజమానులకు లొగడ యిచ్చింది దానిపై వెల్‌కం హోటల్ యజమానులతో యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కృష్ణ మూ ర్తి జరిపిన సంప్రదింపులవల్ల 40 రోజుల వేతనం బోనసుగా యిచ్చినాడు. అదే విధముగా అజంతా హోటల్ యజమాని ఒక నెల వేతనం బోనసుగా యిచ్చినారు మిగత హోటళ్ళ విషయంలో కూడా సంప్రతింపులు జరుగుచున్నాయి

గోదావరిపై రెండవ రైలువంతెన పనికి ప్రారంభోత్సవం

రాజమండ్రి నవంబరు 3

రాజమండ్రివద్ద గోదావరి నదిపై వ్రస్తుతం వున్న రైలు బ్రిడ్జికి దిగువ భాగంలో రెండవ రైలు బ్రిడ్జి నిర్మాణానికి ఫి 5 ఇంజనీర్ (కనస్ట్రక్షన్) శ్రీ జి. పి. వారియర్ సమక్షంలో పని ప్రారంభించారు.

ఈ సందర్భంలో గోదావరినదిమధ్యలో నిర్మించబడే ప్రాంతానికి వ్యతికా విశేషతలను సబ్‌మరు వుర్వప్రముఖులను ఆహ్వానించారు

ఈ సందర్భంలో జరిగిన సభకు ఇంజనీర్ శ్రీ రామయ్య అధ్యక్షత వహించారు

శ్రీ ఏ శె. శ్రీనివాసన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు స్వాగతం చెప్పారు, ఆల్పాహార విందు కూడా చేశారు

ఈ రెండవ రైలుబ్రిడ్జి నిర్మాణంలో 800 అడుగుల పొడవుగల 27 కానాలు 150 అడుగుల పొడవున 4 కానాలు వుంటాయని మొత్తం బ్రిడ్జిపొడవు 9,100 అడుగుల పొడవు వుంటుందని, ఈ బ్రిడ్జి నిర్మాణం అంచు 6 9 కోట్లవుతుందని, నది వీటి అడుగు 100 అడుగుల క్రిందనుండి బ్రిడ్జి స్తంభాల పునాదులు, వుంటాయని, పునాదుల స్తంభాల నిర్మాణం 3 సీజన్లలో పూర్తికాబడి, 1968 డిసెంబరు నాటికి రహదారి తెరవాలని ఆశిస్తున్నామని ఇపుడువేసే పునాదుల రోడ్డు కూడా వేయడానికి తగిన బలంతోనే వేయబడు తున్నవని ఫీవ్ ఇ ఇనీరు తెలియచేశారు ప్రస్తుతం రైలుబ్రిడ్జి మాత్రమే నిర్మాణ మౌతుంది.

గోదావరినదిపై రైలురోడ్డుబ్రిడ్జి నిర్మాణం కావాలని, తూర్పు గోదావరిజిల్లా కొమ్మి మునిసిపాలిటీలు, ప్రజాసంస్థలు ఆందోళన చేయడం, ఒక యునుమరు నిరాహారదీక్ష పూనినవిషయం పాఠకులకు విదితమే (వి వి)

ఏలూరు పట్టణ రిసైర్ టుడాక్ అండ్ సినార్ మాన్య పాక్చరర్స్ అసోసియేషన్‌కు శ్రీ బాలనాగు వెంకటేశ్వరరావు అధ్యక్షుడుగా నూతన కార్యవర్గం ఎన్నికైంది.

మర్య జసాన్‌లోని కాందోజిల్లాలో ఈనెల 8 వ తేదీన స్వల్పంగా భూమి కంపించింది

హెచ్. యం. టి. లో ఐ యన్.టి యు సి.కి చుక్కెదురు

బెంగుళూరు నవంబరు 4

బెంగుళూరులోని హిందుస్థాన్ మెషీన్ టూల్స్ ఫ్యాక్టరీ పనివారి సహకార సంఘం యెన్నికలు ఆక్టోబరు మొదటి వారంలో జరిగాయి

ఈ సంస్థ మేనేజింగ్ కమిటీ 18 స్థానాలలో పది హెచ్ ఎం టీ ఎంప్లాయీస్ యూనియన్ (ఇండిపెండెంటు) కి దక్కాయి. మిగతా మూడు స్థానాలలో యే ఒక్కటి గూడా ఐ యన్. టి యు సి కి అనుబంధంగా వున్న కార్మిక సంఘానికి రాలేదు.

అయినా చిత్ర మేమంటే కంపెనీ మేనేజిమెంటుకు ఐ యన్ టి యు.సి. వల్ల మమత తడవనే లేదు బా రిపు టికి ఆ జేబు సంస్థనే గెలిపిస్తున్నాడి.

వేతన నిర్ధారణలో ఆహార అవసరాల మదింపు: జాతీయ నలహాసంఘం సిఫార్సులు

అవసరాలకు అనుగుణమైన వేతనాల నిర్ధారణకు పనివారి కుటుంబాల ఆహార అవసరాల ప్రమాణాలను నిర్ధారణ చేయడం అనేది ఒక ముఖ్యమైన కీలక అంశం ఈ సమస్యపై ఎప్పటికప్పుడు నివుజుల పరిశోధనలు జరుగుతూనే వున్నవి ఆహార అవసరాల జాతీయ నలహా సంఘం వారు యీ సమస్యపై తాజాగా తయారు చేసిన ఒక నివేదికను భారతీయ వైద్య పరిశోధనా సంస్థ ప్రస్తుతం పరిశీలిస్తున్నది.

ఈసమస్యపై ఐ.ఏ.సి వార్తాసంస్థ ప్రచురించిన సమాచారాన్ని యీ వ్యాసరూపంలో పాఠకులు కందిస్తున్నాం సం॥

మూడవ పంచవర్ష ప్రణాళిక రచనదశలోనే యీ సమస్యపై పెద్ద వివాదం లేవ్ర దించి 15 వ లేబర్ కాన్ఫరెన్సు నిర్వచించిన ఆహార అవసరాల ప్రమాణాల సూత్రాన్ని కేంద్రకార్మిక మంత్రిత్వశాఖ క్రింద పనిచేసే ఆహారవసమన్వయ శాఖ ఆహార అవసరాల ప్రమాణాల సూత్రాన్ని స్థిమితంగా ఒకేసారి కూడు నీ న్యాయం కల పనిగక అప్పుడప్పుడు గట్టిగా కరిక ప్రమేస్తూ రోజుకు 8 గంటల పని చేసేవారైనా వుండాలి అలాంటివారు పని గంటలకు రోజుకు నలుగు గంటలపాటు ఒకసారి స్థిమితంగా వుండేవారుగానూ స్నానం చేయడం దుస్తులు వేసుకోవడం మొదలైన వసుల్లో ఒక గంట 1½ గంట నడకలోనూ, 1½ గంట క్రీడా వ్యాసంగంలోనూ, 8 గంటలు విశ్రమించే వారైనా వుండాలి. అలాంటి నగటు వయస్క వ్యక్తులకు నగటున రోజుకు 3 200 కాలరీల ఆహారం అవసరం.

ఇదే పద్ధతిలో 'నగటుస్త్రీ' లకు 2 800 క్యాలరీల ఆహారం అవసరం. జాతీయ ఆహార సలహా కమిటీ భారతీయ ప్రమాణాలను నిర్ధారణచేసి నగటు పురుషులకు 2,770 క్యాలరీలు నగటు స్త్రీలకు 1950 కాలరీల ఆహారం అవసరమని నిర్ణయించింది.

పారిశ్రామిక కార్మికులు

ఆరోగ్యమంత్రిత్వశాఖ నియమించిన ఈ సంఘం భారతీయ ప్రమాణాల ప్రకారం నిర్ణయించిన నగటు ఆహారంగా పారిశ్రామికకార్మికుల ఆహార అవసరాలను అంచనావేసింది.

పగటున పారిశ్రామిక కార్మికులకు రోజుకు 2 800 క్యాలరీల ఆహారం అవసరమని తేల్చింది

ఆ కమిటీ తన వివేదికలో యింకా యీ క్రిందివిధంగా చెప్పింది:

"నగటు కార్మిక కుటుంబాన్ని ఒక కార్మికుడు అతని భార్య మరి ఇద్దరు పిల్లలు మొత్తం మూడు వినిమయ యూ నిట్లుగా లెక్కించాం. కార్మికునికి 2 816 క్యాలరీల ఆహారం అవసరం

"ఆహార సలహాకమిటీ కార్మికుని భార్య వని స్వభావాన్ని స్థిమితంగా నిర్వచించి 2000 క్యాలరీల ఆహారం సరిపోతుందని చెప్పింది. కార్మిక కుటుంబంలోని స్త్రీ వని స్వభావాన్ని స్థిమితమైనదిగా భావించలేము పిల్లల పెంపకం యింటి, పైటి పనులు గూడా ఆమే చేయాల్సి వుంటుంది. అందుకని ఆమెకు2150వేలక్యాలరీల ఆహారం అవసరమని మా అభిప్రాయం.

'ఇక పిల్లల విషయంలో తయస్సును వారిగా వేరు వేరు ఆహార అవసరాల ప్రమాణాలను సలహా కమిటీ నిర్ణయించింది.

'కార్మిక కుటుంబాలలో 6 సంవత్సరాలలోపు పిల్లలకు రోజుకు 750 క్యాలరీలు 8-14 సంవత్సరాల మధ్య పిల్లలకు 2010 క్యాలరీల ఆహారం అవసరం.

'పై అంచనాలమేరకు ఒక నగటు కార్మిక కుటుంబం ఆహార అవసరాలక్రింది విధంగా వుంటుంది:

కార్మికుడు	2816 క్యాలరీలు
భార్య	2150 "
పిల్లలు	
2 6 సం॥రాలు	1230 "
(2) 6-14 సం॥లమధ్య	2010 "
	8206 క్యాలరీలు

'ఆంపే మూడు యూనిట్ల కార్మిక కుటుంబానికి 8206 క్యాలరీలు అంపే కోజనతలంతా 3750 క్యాలరీలు అతవసరం.

నెత్తిబరువు కూలిని 10 పైసలకు పెంచాలి

పశ్చిమ గోదావరి జిల్లా లైసెన్స్‌డ్ పోర్టర్స్ యూనియన్ వార్షికసభ తీర్మానం

ఏలూరు, నవంబరు 3

నెత్తిబరువు కూలిని ఆడు నయాపైసలు నుండి 10 నయాపైసలకు పెంచాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఆర్ టి సి కైసెన్సు పోర్టర్స్ యూనియన్ పశ్చిమ గోదావరిజిల్లా కార్య వారి కోర్పవంలో తీర్మానించారు.

ఈవార్షికోత్సవం అక్టోబరు25న ఏలూరులో జరిగింది యూనియన్ వకాకను శ్రీ అత్తు బూరి నర్వేశ్వరరావు యమ్, ఎల్ ఎ. గారు ఎగుర వేశారు అక్కడ నుండి ఊరేగింపుగా సభా ప్రదేశానికి వచ్చారు. తీపువరం నర్సాపూర్ విడదవోలు,కాడేద్దిగూడెం కోవ్వూరు ఇంకా అనేక ప్రాంతాలనుండి పనివారు వచ్చారు. బందరు గుడివాడ, తెనాలి గుంటూరు నూజివీడు హనుమాన్ జక్షన్ ఇంకాకొన్ని పూళ్ళనుండి కొహార్డ ప్రతినిధులు హోజరయారు మ హా స భ కు కార్యదర్శి శ్రీ షేక్ వరీద్‌గారు ప్రారంభించారు అధ్యక్షవర్గంగా శ్రీ నర్వేశ్వరరావు శ్రీ పంచే అప్పారావు (ఏ బూ డు దిపో పోర్టర్ యూనియన్ (పెనిసింబ్) శ్రీ శీరవు అప్పా రావు (ఆంధ్రప్రదేశ్ లైసెన్స్ పోర్టర్ యూనియన్ కార్యదర్శి) గార్లు ఎన్నికైనారు.

ధాలాకాలం నుండి మేస్త్రీగా పనిచేసిన లోవరాజు పోర్టరుగా పనిచేసిన శీంహాచలం గార్ల మరణాలకు సంతాపం వెలిబుచ్చారు

వివిధ కాలంనుండి వచ్చిన ప్రతినిధులు తమ తమ అనుభవాలను తెలిపారు.

రజుల్ లగేజీని సింగల్ లగేజ్ చేయాలని 6 వ,పై నుండి నెత్తిబరువును 10 నయా పైసలకు పెంచాలని పోర్టర్లందరకు సంవత్సర మునకు రెండు జతలు దుస్తులు ఇవ్వాలనీ, దిపోలు లేని ప్రాంతాలకు దిపోలు ఏర్పరచవలెనని, పోర్టర్లు గ్యారంటీగా జీవించటానికి ఉద్యోగ వసతి కల్పించుటకు ప్రతి ఐస్సుకు ఒక క్లీనరును ఏర్పాటు చేయాలని ప్రతినిధులు తమ ప్రసంగాలలో కోరారు.

ఈ క్రింది వారిని కార్యవరానికి ఎన్నుకున్నారు అధ్యక్షులు శ్రీ షేక్‌వరీద్ కార్యదర్శి శ్రీ కుంచే అప్పారావు, కోశాధికారి శ్రీ పుంగి అప్పారావు; పద్మలు, శ్రీయుతులు మానాను కొండయ్య శెగనేటి కొండయ్య కొర్రా వెంకటేశ్వరరావు బుర్రి అదినారాయణ, శాగానేటి అప్పలస్వామిగార్ల ను ఎన్నుకొన్నారు

అసాయంత్రం బస్‌స్టాండ్‌లో బహిరంగసభ జరిగినది. శ్రీ నర్వేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు

శ్రీ శీరవు అప్పారావుగారు మాట్లాడుతూ యూనియన్ ఏర్పడినప్పటి నుండి ఐస్సులు శాతీయం చేసిన తదుపరి తమ కోర్కెలను కార్పొరేషన్ అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ యీ నాటి వరకు వాటిని పరిష్కరించలేదని వివరించారు శ్రీ కుంచే అప్పారావు శ్రీ రంధా వెంకటవ్వయ్యగార్లు మాట్లాడిన తర్వాత 'మహా వీర కర్ణ' బుర్రకథను శ్రీ సూర్యనారాయణ బృందంవారు చెప్పడంతో కార్యక్రమం ముగిసింది.

ఐస్సుల నుండి ప్రమాదం జరిగిన పోర్టర్లకు నష్టపరిహారం పై దృనదుపాయం కలుగ జేయాలని పోర్టరుగా వున్నవారికి గ్యారంటీగా వని కల్పించాలని, అందుకు ప్రతి ఐస్సు లోను ఒక క్లీనరును ఏర్పాటు చేయాలనీ, ఆహార పదార్థాల ధరలుతగ్గించాలని మొదలగు తీర్మానాలను ఆమోదించారు.

వాటంబేడులో అన్నార్తులచే 7 బస్తాల ధాన్యం స్వాధీనం

30 మంది అరెస్టు; హెచ్చరించబడిన అనంతరం విడుదల; 6 వ తేదీన ఆకలియాత్రకు నిర్ణయం

వాటంబేడు, నవంబరు 4

నెల్లూరుజిల్లా సూళ్లూరుపేట కా బూ కా వాటంబేడులో 20 వట్ల ధాన్యం నిల్వచేయగల ఆసామి వేలవల్లి కుమారస్వామిరెడ్డిని గ్రామ హరిజనవేద ప్రజలు-ఎరటా ఆహారధాన్యాల దొరకనందున-ధాన్యంయిమ్మనికోరగా అతడు నిరాకరించాడు. ఆ ధాన్య ము ను బ్లాక్ మార్కెట్లుకో నిక్షేపంచినేసినాడు

అతని ధాన్యం 7 బస్తాలను అక్కుంపేట రైస్ మిల్లులో దియ్యం దంపించుటకు అక్టోబరు 27 న వుదయం తీసుపోయినాడు 3 రోజులుగా వస్తుణ్ణండి ఆన్నములేని వేద వ్రజలు గ్రామ సమీపంలో ఆ ఇండిలోవున్న దియ్యాన్ని, కొద్ది రాగిసిండిని స్వా ధీ నం చేసుకొని యింటికి 2 శేర్లు చొప్పున సమిష్టిగా పంచుకొన్నారు

దియ్యము వంచుకొన్న వెంటనే గ్రామ ముఖులవున్న పెత్తందార్లు పాతకక్షలను వుపయోగించు కొనుటకుగాను, నూళ్ళూరుపేటలో క్యాంపుగావున్న గూ డూ డు పట్టకలక్టరుకు రిపోర్టు చేశాడు దానిపై 27 వ తేదీ రాత్రికి మాజీ వందాయతీ ప్రెసిడెంటు శ్రీ వేనాట అయుణావలంరెడ్డిగారితో సహా 27 మం ది అన్నార్తులను గూ డూ డు పోలీసు పర్కిండు యిన ప్పెక్టరు కష్టడీలోతీసుకొన్నాడు.

27 రాత్రి వాటంబేడు గ్రామ హరిజనవాడ చుట్టూ సుమారు 60 మంది రిజర్వుపోలీసులు, సిటిపోలీసు, 10 మంది సబ్‌యిన స్పెక్టర్లు చుట్టుముట్టి ఇండ్లలోతొరకాడి. సోదా చేయగా 24 శేర్ల దియ్యం 6 శేర్లు రానిసిండి మ్కాతమేదొరికినది మిగతాది అప్పటికే వండి తినివేశారు

'సేరము' జరిగిన ప్రాంతంలో గూడూరు సబ్‌కలక్టరుడు తాలూకా తహసీల్దారు, సబ్ యిన్ స్పెక్టరు పరిశోధనచేసి పోలీసు దర్యాప్తు జరిపిన తదుపరి శ్రీ ఆదుణాతంరెడ్డిని వేదన తుగా విడుదలచేస్తూ మిగతావారిని మంది వద్ద ముంద్రేయించినట్లు హెచ్చరించుటకు వెంకటగిరి సబ్ మేజిస్ట్రేట్ ఎదుట చేసినారు

సూళ్ళూరుపేట తాలూకా సరఫరా ప్రాంతంగా ప్రభుత్వంచకటించి వెంటనేకరువు నివారణచనులు ప్రారంభించాలనీ, మదాసుకు ఎగుమతి ఆగుచున్న ఆక్రమ ధాన్యం రవాణాను ఆరికట్టాలనీ కోరుటకుగాను తాలూకా కమ్యూనిస్టు కమిటీ 6వ తేదీన సూళ్ళూరుపేట తహసీలిదారు వద్దకు ఆకలి యాత్రను ఏర్పాటు చేసింది.

తిరుపతి లో నియ్యం కటకట

తిరుపతి, నవంబరు 1

చిత్తూరుజిల్లా తిరుపతిలో ఆక్టోబరు 28 మొదలు ఒక్కొక్క ఇంటికి దక్కెర కార్డులు వున్నవారికి వారిమనుకు (మనుగుడ వ్యక్తి అటువైన వుంపే) గోదుమలు 2 కేజీలు దియ్యము కి కేజీలు చొప్పున యిచ్చుచున్నారు. ముగ్గురు వ్యక్తులకును, అంతకు తక్కువగా నుండువారికి వారమునకు గోదుమలు 1 కేజీ దియ్యము కి కేజీ లు యిచ్చుచున్నారు దక్కెర కార్డులులేని కుటుంబములకు దినము ఒకటింటికి ఒకకేజీ దియ్యం యిచ్చుచున్నాడు. ఈ దక్కెర కార్డులులేని కుటుంబములలో అయిదుగురు, అదుగుదు వ్యక్తులు వున్నారు. వారికి కార్డులుచేసి చిన్న చిన్న వుద్యోగస్తులకు ఈ ఒకకేజీ దియ్యం చాలడం లేదు నిత్యము కూలీ,నాలీ చేసుకొను వ్యక్తులు ఇలాంటి కష్టములకు లోనగుచున్నారు.

తిరుపతి కోఆపరేటివ్ స్టోర్సువద్ద క్యూలో నిలుచుకొన్న వారిలో కొందరికి అక్కుమ్ను దియ్యం కిలో 51 పైసల చొప్పున, అదే క్యూలో కిలో 72 పైసల చొప్పున వ్రజలను మాచి దియ్యమును అమ్ముచున్నాడు. క్యూలో నిలబడి యున్న వా రి లో కొందరుమిండికి బోకనులు ఇచ్చి మరికొంతనుండికి బోకనులు లేవని రేపు రమ్మని పంపివేయుచున్నారు

వార్తకు ఒక్కొక్క చొకడిపోను వీర్లె నంత త్వరలో పెద్దవలయమని వ్రజలు కోరు చున్నారు.

సాలూరులో కూడా బియ్యానికియ్యబ్బంది

సాలూరు, నవంబరు 1

శ్రీ కాశీకం జిల్లా సాలూరులో ప్రభుత్వ ఉద్యోగుల నిర్వహ్య పై ఖరీ, ఆహార పరిస్థితి లోని యిబ్బంది కలిసి అన్ని పార్టీల ఐక్య ఆందోళనకు దారితీసింది. అధ్యక్షుడు ఆక్టోబరు 3 న వచ్చిన డిప్యూటీ సప్లయి ఆఫీసరు అన్ని విధాలను తనిఖీ చేశారు.

పట్టణ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ బొర్రా వెంకట రాజాగాడు మండల కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ చిక్కాల రామకృష్ణ రావుగారు ట్రావెలర్స్ బంగళాలోవారిని కలసుకొని ఇద్దరు డిపో లో అమ్ము చున్న దియ్యంచూసి వాటిరేటును వివరించి అని వర్తకుల అమ్మే దియ్యపురేటు కన్నా హెచ్చురేటు లని తెలియజేశాడు వాటినిచూచి డి, ఎస్ ఓ, ఆశ్చర్యం వెలిబుచ్చాడు. టి ఎస్ ఓ ను అడిగి తెలుసుకున్నారు

సాలూరులో రేవనుకార్డులు అందరికి మొదట్లో ఇవ్వలేదు కొ త్త గా యిచ్చుటకు టి ఎస్, ఓ అనేక అభ్యంతరాలు చెప్పుతున్నా రనిచెప్పినమీదట ఈ వ్యవహారం పరిశీలించి గలదని డి ఎస్ ఓ హామీ యిచ్చాడు. ఇక మీదట నూకా మైనా గోదుమ నక్రమ పద్ధతిలో నిర్వహించుటకు తగు జాగ్రత్తలు తీసుకు టా మన్నాడు.

తెనాలివిద్యుత్కార్మికుల నిరశన దీక్ష నిర్ణయం

తెనాలి నవంబరు 1

తెనాలి విద్యుత్సరఫరా కార్మికుల సహాయ సంఘ శ్రీ వి ఆతయ్యగారి అధ్యక్షతను ఆక్టోబరు 30 న జరిగింది.

